RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం   AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్
9666992524

Published at Karimnagar circulated in : Telangana   సంపుటి : 04   సంచిక : 37   ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్   మంగళవారం 06-01 -2026   పేజీలు -6   వెల: రూ. 05.00



## వ్యక్తిగా వెలుతున్నా..
# శక్తిగా తిరిగి వస్తా

**కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్**

**ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు**

- బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి

హైదరాబాద్, - జనవరి 5 అక్షర వేదం
బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు.

-మిగతా 2 లో




## బ్యాంక్ ఉద్యోగుల సమ్మె!..

- 27న దేశవ్యాప్తంగా విధుల బహిష్కరణ
- వారానికి 5 రోజుల పనిదినాలే ఉండాలని డిమాండ్

న్యూఢిల్లీ,
యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) కిందనున్న బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఈ నెల 27న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. వారానికి 5 పనిదినాలేనన్న డిమాండ్‌తో ఎంప్లాయీస్ ఈ స్ట్రైక్‌కు దిగుతున్నారు. దీంతో ఈ నెల ఆఖరి వారంలో వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతబడనున్నాయి. 24 (నాల్గో శనివారం), 25 (ఆదివారం), 26 (రిపబ్లిక్ డే) తేదీల్లో బ్యాంకులకు రెగ్యులర్ హాలిడేస్ ఉన్నాయి మరి. సమ్మె జరిగితే బ్యాంకులకు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని ఖాతాదారులకు ఇబ్బందేనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ప్రస్తుతం ఆదివారాలు కాకుండా ప్రతి నెలా రెండో, నాల్గో శనివారాలు బ్యాంకులు మూతబడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో నెలలో వచ్చే ఆ మిగతా 2 లేదా 3 శనివారాలు కూడా బ్యాంకులకు సెలవుగా ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. నిజానికి 2024 మార్చిలో జరిగిన వేతన సవరణ సెటిల్మెంట్ సందర్భంగా శనివారాలు బ్యాంకులకు సెలవు దినంగా అమలుపర్చేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), యూఎఫ్‌బీయూ రెండూ అంగీకరించాయి. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఈ ప్రతిపాదన కాస్తా మూలనపడింది. అయితే శనివారాల్లో బ్యాంకులను మూసేస్తే వచ్చే నష్టమేమీ లేదని ఉద్యోగ సంఘాలు వాదిస్తున్నాయి. మిగతా రోజుల్లో (సోమవారం నుంచి శుక్రవారం వరకు) అదనంగా

-మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల మధ్య
# విభేదాలు సరికాదు


- ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి
- ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక
- కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు
- వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా
- ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి

గుంటూరు,- జనవరి 5 అక్షర వేదం
తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు.

-మిగతా 2 లో

# ప్రధాని మోడీతో యోగి భేటీ

- యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?



న్యూఢిల్లీ -
ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు.

-మిగతా 2 లో

## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

హైదరాబాద్
:ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.





2 లో

## ప్రపంచ వరి సాగులో
# భారత్ రికార్డు

- వరి ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్..
- చైనాను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరిన భారత్
- రెండో స్థానానికి చైనా
- భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా.. చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితం



## మరోమారు భారత్‌పై
# ట్రంప్ అక్కసు


- మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఫైర్
- ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు..
- ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!

2 లో

## పోలవరం-నల్లమల'ను
# అడ్డుకుంటాం

### గోదావరి ట్రిబ్యూనల్ నిబంధనలను ఉల్లంఘించిన ఏపీ

- అనుమతులివ్వరాదని వివిధ కేంద్ర విభాగాలకు లేఖలు
- హరీశ్‌రావు లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు
- ఈనెల 12న సుప్రీంకు స్వయంగా హాజరవుతా :
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ - జనవరి 5 అక్షర వేదం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటా మని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. సోమవారం శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ)1980 అవార్డ్‌తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలను ఉల్లంఘించడ మేనని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గత సమాచారం కోసం పంపినది మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సష్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కొట్టి పారేశారు. పోలవరం-నల్లమల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో పాటు కేంద్ర జలసంఘం, పర్యావరణ,

-మిగతా 2 లో



## బంగ్లాలో ఆగని హిందువుల హత్య

- మరో యువకుడిని కాల్చి చంపిన దుండగులు
- ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతి

ఢాకా
బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హత్యాకాండలు ఆగడం లేదు. సోమవారం సాయంత్రం 5గ ప్రాంతంలో అందరూ చూస్తుండగానే మరో హిందూ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందగా, దుండగులు పరారయ్యారు. బంగ్లాదేశ్‌లోని జస్సోర్ జిల్లా కేశబ్పూర్ ఉపజిల్లా వార్డు నెంబర్-17లోని కొపలియా బజార్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మృతుని కేశబ్రూర్ ఉపజిల్లాలోని అరువా గ్రామానికి చెందిన రాణాప్రతాప్ (45)గా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, మార్కెట్‌కు వచ్చిన రాణాప్రతాప్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలిసిన మణిరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆఫీసర్ ఇన్‌చార్జి రజివుల్లా ఖాన్ తెలిపారు. కొద్దికాలంగా దేశవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తరహా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గత మూడు వారాల్లో ఇది ఐదవది.



## నిలదీస్తామన్న వారు పారిపోయారు

- చర్చ పెడితే తోకముడిచారు
- బిఆర్ఎస్ గైర్హాజరుపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్ -- జనవరి 5 అక్షర వేదం
:ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

-మిగతా 2 లో

# వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

మొదటి తరువాయి



సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. 'ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా' అని కవిత వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

మొదటి తరువాయి



కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగుల సమ్మె!..

మొదటి తరువాయి


40 నిమిషాలు ఎక్కువగా పనిచేసేందుకు ఉద్యోగులంతా సిద్ధమని ఓ ప్రకటనలో యూఎఫ్‌బీయూ చెప్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ, ఎల్ఐసీ, జీఐసీ మొదలగునవి వారానికి 5 రోజులే పనిచేస్తున్నాయని గుర్తుచేస్తున్నది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్, మనీ మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజీల వంటి వాటికి కూడా శని, ఆదివారాల్లో సెలవేనని పేర్కొంటున్నది. ఇక చాలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు సైతం శనివారాల్లో పనిచేయట్లేదని తెలిపింది. కాబట్టి వారానికి 5 రోజుల పనిదినాలను వద్దనేందుకు పెద్ద కారణమేమీ ఉండదని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు అంటున్నాయి. కాగా, పేరిట ఉద్యోగ సంఘాలు చేపట్టిన సోషల్ మీడియా క్యాంపెయిన్‌కు 18,80, 027 లైక్‌లు వచ్చాయని, అలాగే సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై దాదాపు 2,85,200 పోస్టులున్నాయాని యూఎఫ్‌బీయూ వెల్లడించింది.

# ప్రధాని మోడీతో యోగి భేటీ

మొదటి తరువాయి

ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల పక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

# పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం



మొదటి తరువాయి

అటవీ మంత్రిత్వ శాఖ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయంతోపైన పేర్కొన్న సంస్థలన్నీ ఏకీభవించాయని పేర్కొన్నారు. డిసెంబర్ 4న కేంద్ర జల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్విని నియమించిందని తెలిపారు. సోమవారం జరగాల్సిన వాయిదాలు వచ్చే సోమవారానికి (జనవరి 12) వాయిదా పడ్డాయనీ, రిట్ పిటిషన్‌ను సూట్ పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు సూచించినట్టు తెలిపారు. వచ్చే సోమవారం జరగనున్న వాదనలకు స్వయంగా తానే హాజరై మళ్ళీ స్టే ఆర్డర్ కోరతానని మంత్రి వివరించారు. ఈ విషయంపై రానున్న రెండు రోజుల్లో న్యాయవాదులతో ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందిస్తామన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలువరించ డంలో విజయం సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ పథకానికి బ్రేక్ పడిన విషయాన్ని తెలంగాణా సమాజం గుర్తుంచుకోవాలన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలకులు జల వనరుల నిర్వహణలో ఘోరంగా విఫలమయ్యారని మంత్రి మండిపడ్డారు. వారి పాలనలో మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జూరాల నుంచి శ్రీశైలానికి, తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైన్ చేయడం వంటి నిర్ణయాలు తెలంగాణా భవిష్యత్ తరాల మీద మోయలేని భారాన్ని గత ప్రభుత్వం మోపిందని విమర్శించారు.

# ప్రపంచ వరి సాగులో భారత్ రికార్డు

**వరి ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్..**
**చైనాను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరిన భారత్**
**రెండో స్థానానికి చైనా**
**భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా..**
**చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితం**



వరి ధాన్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటిదాకా అగ్రస్థానంలో ఉన్న చైనా ను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద వరి ధాన్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా.. చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను ఆయన విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని చెప్పారు. ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా భారత్ మారిందని చౌహాన్ తెలిపారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. గడిచిన 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రి గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరువు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వెల్లడించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తంచేశారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని కేంద్రమంత్రి చౌహాన్ తెలిపారు.

# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

- మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఫైర్
- ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు..
- ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ఒకవైపు ప్రశంసిస్తూనే మరోవైపు నుంచి చురకలు అంటించారు. మోదీ చాలా మంచి వ్యక్తి అని పొగుడ్తూనే.. తనకు నచ్చినట్లుగా చేయకపోతే సుంకాలు పెంచుతానని హెచ్చరించారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో విషయంలో చేపట్టబోయే చర్యల గురించి చెబుతున్న వేళ ట్రంప్ భారత్ గురించి కూడా ప్రస్తావించారు. రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించిందని.. తనను సంతోషపెట్టేందుకే భారత ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. " వాళ్లు నన్ను సంతోషపెట్టాలని భావించారు. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. రష్యాతో వారు వ్యాపారం కొనసాగిస్తే.. మనం చాలా వేగంగా టారిఫ్‌లు పెంచుతాం" అని ట్రంప్ హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఒక ఆడియో క్లిప్‌ను వైట్ హౌస్ ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. వెనెజువెలా ఆర్థిక వ్యవస్థ అయితే మరింత దయనీయంగా ఉందన్నారు. తాను చూసిన వాటిలో అత్యంత చెత్త ఆర్థిక వ్యవస్థ వెనెజువెలాదే అని పేర్కొన్నారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే గతంలోనూ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ప్రధాని మోదీ తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# నిలదీస్తామన్న వారు పారిపోయారు

మొదటి తరువాయి

బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. "శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు'అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు - రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడిపోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

# ఆకట్టుకున్న శ్రీకృష్ణ పారిజాతం
# ఒక దివ్య కూచిపూడి రూపకం





**-భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు లయన్ డాక్టర్ కే.వీ.రమణారావు**

హైదరాబాద్, జనవరి 05 (అక్షర వేదం) : శ్రీకృష్ణ పారిజాతం ఒక దివ్య కూచిపూడి నృత్య రూపకమని భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు లయన్ డాక్టర్ కే.వీ.రమణారావు అన్నారు. స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో భాగ్యనగరంలో దశావశాంతల నృత్య కేళి పేరిట రూపక ప్రదర్శన డాక్టర్ నమాని రవికుమార్ నిర్వహణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే.వీ.రమణరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణుడి లీలా వినోదాల సమాహారమే శ్రీకృష్ణ పారిజాతం అని, ఇంద్రుడు బహుకరించిన పారిజాత పుష్పం చుట్టూ తిరిగే కథ అని వివరించారు. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని, శ్రీకృష్ణుని దివ్య గాథను చాటిచెప్పే ప్రయత్నాన్ని అభినందించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది. స్పందన నృత్యకేళి, మనస్పందన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ నామిని రవికుమార్ శ్రీకృష్ణుని లీలా గాథలు ఎంతో అద్భుతంగా చూపించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీకాంత్ గౌడ్, జక్క కృష్ణ, డాక్టర్ మీనాక్ష, మోహన కృష్ణ, అడ్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త నిలదీసే తత్వం పెంచుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపు**
**సెంటినరీ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం**





అక్షర వేదం, జనవరి 05 రామగిరి
ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రజా సమస్యలపై నిలదీసే తత్వాన్ని అలవర్చుకొని ధైర్యంగా ముందుకు సాగాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు. సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రామగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, కార్యకర్తలే పార్టీకి బలమని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రజా సమస్యలను విస్మరిస్తోందని ఆరోపించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నించే తత్వం ప్రతి కార్యకర్తలో ఉండాలన్నారు.ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమితో నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సూచించారు. పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, పార్టీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో అధికార పార్టీ రూ.5 వేల వరకు ఇచ్చి ఓట్ల కొనుగోలు ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఇటువంటి ప్రలోభాలకు కార్యకర్తలు, ప్రజలు లొంగకూడదని హితవు పలికారు.బీఆర్ఎస్ పాలనలో అమలైన సంక్షమ పథకాలను ప్రజలకు వివరించాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుళ్లాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉంటే వచ్చే ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్, వార్డ్ సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులను సన్మానించారు. ఈ సమావేశం లో నాయకులు నాగెల్లి సాంబయ్య, శంకేసి రవీందర్, పూధారి సత్యనారాయణ, కుమార్ యాదవ్,దేవ శ్రీనివాస్, జవహర్ సర్పంచులు పల్లె పద్మ, మంతెన చంటి, సుంకరి మహేందర్, కొండ వేన దివ్య, పుట్ట రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు
# బొగ్గుగని కార్మికులే పునాది

**వారి శ్రమతోనే దేశానికి వెలుగులు**
**కార్మిక సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావిస్తా...**
**ఐటీ మినహాయింపు, మెడికల్ బోర్డు ఏర్పాటు అంశాలను సీఎం దృష్టికి తీస్తుళ్తా...**
**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**





అక్షరవేదం/గోదావరిఖని: జనవరి 05
బొగ్గు గనుల్లో పని చేసే కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అని, వారి వల్లనే దేశానికి వెలుగులు ప్రసరిస్తున్నాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. అలాంటి వారి భద్రత, సంక్షమం, అవసరమైన అన్ని సదుపాయాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఎంపీ స్పష్టం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి జీడి 11వ భూగర్భ గనిలోకి ఎంపీ దిగి పని పరిస్థితులను పరిశీలించారు. గనిలోని 3వ సీమ్, 46వ లెవల్లో కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి పనులను స్వయంగా తిలకించారు. గని ఉపరితలం నుంచి భూగర్భంలోకి మ్యాన్ రైడింగ్ వెహికిల్ ద్వారా మూడు కిలోమీటర్లు, నడుచుకుంటూ మరో మూడు కిలోమీటర్లు ఎంపీ వంశీకృష్ణ వెళ్ళారు. అంతకుముందు గని వద్ద కార్మికులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కార్మికులకు ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే చర్యలు, కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, పని పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీస్తుళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల సమస్య, మెడికల్ బోర్డు ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీస్తుళ్ళి మాట్లాడుతానని చెప్పారు. కార్మికుల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీస్తుళ్ళి ఒత్తిడి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలపై రానున్న రోజులలో పార్లమెంటు సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు. దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి కార్మికుల సంక్షమంపై మేనేజ్మెంట్ అనుసరిస్తున్న పద్ధతులు, విధానాలను ఆయన ప్రశంసించారు. ఎంపీ వంశీకృష్ణ వెంట సింగరేణి జీఎం డి.లలిత్ కుమార్, మైన్ ఏజంట్ చిలుక శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి, కామ విజయ్, రాచకొండ కోటేశ్వర్లు, తిప్పారపు మధు, మాదాసు విజయ్, సతీష్, చింతల శ్రీనివాస్, విజయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు



అక్షర వేదం, జనవరి 5 రామగిరి
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గాన్ని సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎం.బుర్రి శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదట సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవలిక ప్రశాంత్ లను శాలువాలతో సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తానని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు హామీ ఇచ్చారు. సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, క్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మ గట్టయ్య, ఖండే.సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ లను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా మధ్యాహ్నం వంట భోజన నిర్వాహకులు, ప్రైవేట్ ఉద్యోగులు సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను సన్మానించారు.

## ఆంధ్ర మేవ జయతే మెడల్‌తో బియ్యని తిరుపతికి ఘన సత్కారం




అక్షర వేదం, జనవరి 05: రామగిరి
రామగిరి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ అభ్యుదయ కవి బియ్యని తిరుపతికి "ఆంధ్ర మేవ జయతే" మెడల్‌తో విశేష గౌరవం లభించింది. గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో "ఆంధ్ర మేవ జయతే" సంస్థ నిర్వహించిన మూడో ప్రపంచ తెలుగు మహాసభలుఉ2026 ఆదివారం ఘనంగా జరిగాయి. గుంటూరు ఏటుకూరి హైవేపై ఉన్న శ్రీ సత్యసాయి స్పిరిచువల్ ప్రాంగణంలో, దివ్యశ్రీ నందమూరి తారక రామారావు ప్రధాన వేదికగా ఈ మహాసభలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న బియ్యని తిరుపతి తన కవిత్వంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తెలుగు భాష, సాహిత్య రంగాల్లో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు శాలువా కప్పి, "ఆంధ్ర మేవ జయతే" మెడల్‌ను మెడలో వేసి ఘనంగా సన్మానించారు.ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ కవులు, కవయిత్రులు పాల్గొని తెలుగు భాషా సాహిత్యంపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా బియ్యని తిరుపతిని పలువురు ప్రముఖులు అభినందించారు.

## అమ్మకపేటలో వీరయోధుల విగ్రహాలకు ఒకే ప్రదేశం ఏర్పాటు చేయాలి




అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:
ఇబ్రహీంపట్నం మండలం, అమ్మకపేట గ్రామానికి చెందిన వీరయోధుల త్యాగాలను చరిత్రలో నిలిపే విధంగా, గ్రామ పరిధిలో ఒకే ప్రదేశంలో వీరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ గ్రామ ప్రజల నుండి బలంగా వినిపిస్తోంది.ఈ మేరకు అమ్మకపేట గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి కి గ్రామపంచాయతీ సభ్యులకు గ్రామానికి చెందిన క్రాంతికుమార్ పులి వినతిపత్రం సమర్పించారు. వీరయోధుల త్యాగాలను విస్మరించడం గ్రామ చరిత్రకు అవమానమని, వారిని గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.వీరయోధుల విగ్రహాల ఏర్పాటు రాజకీయ లాభా ల కోసం కాదని, పూర్తిగా ప్రజా ప్ర యోజనార్థమేనని తెలిపారు.యు వతలో దేశభక్తి, త్యాగస్ఫూర్తి పెం పొందించేందుకు ఈ కార్యక్రమం దో హదపడుతుందని పేర్కొన్నారు. అందుకే గ్రామపంచాయతీ పరిధి లో అనుకూలమైన భూమి స్థలాన్ని వెంటనే కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులు మంజూరు చే యాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వ నిబంధనలు,చట్టపరమైన మా ర్గదర్శకాలను పూర్తిగా పాటిస్తామ ని హామీ ఇస్తూ, ఈ అంశంపై ఆల స్యం చేస్తే గ్రామ ప్రజల ఆగ్రహాన్ని ఎ దుర్కోవాల్సి ఉంటుందని హెచ్చ రించారు. గ్రామ ప్రజల ఆకాంక్షల ను గౌరవిస్తూ గ్రామపంచాయతీ సా నుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన మండల అధికారులు



**అక్షర వేదం, జైపూర్,జనవరి 05**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో నూతనముగా ఎన్నుకోబడిన సర్పంచ్ లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎంపిడిఓ జి.సత్యనారాయణ మాట్లాడుతూ, నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. సర్పంచులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకొని వెళ్లాలని తెలియజేసినారు. అనంతరం, జైపూర్ మండలంలోని పలు అభివృద్ధి పనుల గురించి సర్పంచులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంనకు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరై అందరికీ పరిచయం చేసుకోవడం జరిగింది. తర్వాత, నూతన సర్పంచులను శాలువాలతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ జి.సత్యనారాయణ, తహాశీల్దార్ వనజ రెడ్డి, డి ఈ ఏ. విద్యాసాగర్, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఏ ఈ పి ఆర్ బి. రాజ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ భాగ్య లక్ష్మ, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు వేముల స్రవంతి, జి. శ్రీనివాస్ రెడ్డి,ఎండీ. ఫయాజ్, కే. వినోద, కే.మనోహర్, టి.తిరుపతి, ఏ.స్రవంతి, ఆర్. రామన్న, వేముల.సుధ, పి రాజశేఖర్, జే.సరస్వతి, టి.అంజన్ గౌడ్, బి.వెంకటేష్, డి.స్వప్న, జే. లక్ష్మ లు, పంచాయితీ కార్యదర్శులు, ఈ జి స్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాత్రికేయులు, గ్రామ ప్రజలు హాజరైనారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ విజేతలను అభినందించిన

**- జేఎన్టీయుహెచ్ ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్**



**అక్షర వేదం, జనవరి 5 రామగిరి**
ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో వరసగా రెండవసారి గెలిచిన మంథని జేఎన్టీయూ క్రికెట్ క్రీడాకారులను సోమవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. బులుసు విష్ణువర్ధన్ పేరు పేరునా అభినందించారు. ప్రిన్సిపాల్ చాంబర్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్టువర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచి క్రికెట్ కప్ సాధించడం ఆనందంగా ఉందని, ఇదే ఊపును భవిష్యత్తులో జరగబోయే రీజియన్ స్థాయి క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో మంథని జేఎన్టీయూ కళాశాల పేరును ఇనుమడింపచేయాలనీ క్రీడాకారులను కోరారు. కళాశాలలో చదివే క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చేందుకు కళాశాల యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, గాడిపల్లీ సునీల్ కుమార్, కళాశాల ఉద్యోగులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ముస్త్యాల యువత...!

**- మానవసేవే మాధవసేవా..**

**అక్షర వేదం, జనవరి5 రామగిరి**



పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన గోసిక సురేష్ కుటుంబాన్ని ముస్త్యాల గ్రామ యువత పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను అందజేశారు.ఆలా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సంకల్పంతో నేనున్నానని ముందుకొచ్చిన యువ డైనమిక్ లీడర్ కొమిరినేని మనోహర్ రావు తను ముస్త్యాల చేయూత అనే ఒక గ్రూపు తయారు చేసి గ్రూప్ సభ్యులందరి సహకారంతో మ వంతుగా బాధిత కుటుంబానికి 35వేల రూపాయలు అందజేశామని. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ముస్త్యాల గ్రామ చేయూత గ్రూపు సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంబోజ రాజేందర్,బెల్లంకొండ కనకయ్య, సిద్ధ శేఖర్, సుందిళ్ళ కృష్ణ, బెల్లంకొండ ప్రసాద్, బొంతల శ్రావణ్, జక్కుల రక్షత్, కాల్వల సాయి, ఉదురుకోట కుమార్, గుర్రం మహేష్, మెరుగు మల్లేష్,బుపెల్లి ప్రేమ్,కోమిరినేని సాయి,ఎల్లోల మల్లేష్,జనగాం అనిల్ రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి (ఏబీఎన్) ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా యువ నాయకురాలు డి.స్నిగ్ధ రెడ్డి



**అక్షర వేదం/ జోగులాంబ గద్వాల :**
గద్వాల పట్టణంలో ఏర్పాటు చేసిన మాల్ద్ కాలేజీలో ఆంధ్రజ్యోతి( ఏబీఎన్) ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా యువ నాయకురాలు డి. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు.ముందుగా మహిళలు వేసిన ముత్యాల ముగ్గులు, చుక్కల ముగ్గులు వీక్షంచారు..అనంతరం డి. స్నిగ్ధ రెడ్డి ని ఆంధ్రజ్యోతి జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాసులు మరియు రిపోర్టర్లు సన్మానించారు.

**ఈ సందర్భంగా డి. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.**
మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత కళలను వెలికి తీయడంలో ఆంధ్రజ్యోతి చూపుతున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు.ముగ్గుల పోటీల్లో మహిళలు తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు పది రోజుల ముందే సంక్రాంతి పండుగను తలపించిందని అన్నారు..ఆంధ్రజ్యోతి వార్తల్లోనే కాదు ప్రజలకు సేవ చేయడంలోనూ ముందు ఉండడం శుభపరిణామామని అన్నారు..ముగ్గులు కేవలం మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక వ్యాయామానికి కూడా ఉపకారిస్తాయన్నారు.
మహిళలు వేసిన ముత్యాల ముగ్గులు, చుక్కల ముగ్గులు అందమైన హరివిల్లును తలపించే విధంగా ఉన్నాయని ముగ్గుల పోటీలు పోటాపోటీగా సాగిన ఈ పోటీల్లో మొదటి బహుమతి గద్వాలకు చెందిన డి. శ్రీలక్ష్మ, రెండవ బహుమతి ఎన్. మంజుల ,మూడవ బహుమతి జి పల్లవి లకు బహుమతులు ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బండల పద్మావతి, అక్కల రమాదేవి,పట్టణ అధ్యక్షరాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షరాలు సమత గౌడ్, మహిళా మోర్చా నాయకురాలు ఎం. భారతి, ఎస్. భారతి, ఆంధ్ర జ్యోతి రిపోటర్లు టౌన్ సంగమేశ్వర్, క్రైమ్ వెంకటేష్ ,ఇండికా శివ ,పురేందర్, రవి, జహీర్ ,ఫోటోగ్రాఫర్ యూసుఫ్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల సొమ్మును ఫుట్‌బాల్ ఆటకు పెట్టిన రేవంత్ రెడ్డి

**- ప్యాకేజీ ఇప్పిస్తానన్న మంత్రి శ్రీధర్ బాబు ను ప్రశ్నించాలన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**అక్షర వేదం/మంథని,జనవరి5:**
ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే సుప్రీమ్లని కార్యకర్తలు మీ పవర్ మర్చిపోవద్దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం రామగిరి మండలం సెంటనరీకాలనీ సాయిరాం గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడకు వెళ్లినా కోవర్టులు అన్యాయం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలంటున్నారు. కానీ అసలు చర్యలు తీసుకునేది కార్యకర్తలేనని ఆయన అన్నారు.ఎవరిని సస్పెండ్‌చేయాలన్నా కార్యకర్తలే చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలు తమ పవర్ మర్చిపోతున్నారని నీకార్నైనా కార్యకర్త ఉంటే నాయకుడు, పార్టీ,నాయకత్వం నిలబెట్టేందుకు పోరాడుతాడన్నారు. కాంగ్రెస్సోళ్లు పనిచేయరు చేసిన పనిని విమర్శిస్తుంటారని కానీ వారిని నిలదీస్తే వెనుకడుగు వేస్తారన్నారు.మనం నిలదీస్తామనే భయం లేకనే మనపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథని ఎమ్మెల్యే మంత్రి అయి రెండేళ్లు అయినా రామగిరి మండలంలో తట్టెడు మట్టిపోయలేదని ఈ విషయంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.ఎమ్మెల్యేగా పుట్ట మధు నాలుగేళ్లు పనిచేస్తే దుద్దిళ్ల కుటుంబం నలబై ఏండ్లుగా అధికారంలో ఉంటుంది కదా అభివృద్ధి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మాసారు 283ఇండ్లకు పైసలు ఇప్పిస్తడని గల్లలు ఎగిరేసిన లద్నాపూర్ నాయకులు ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు పైసలు ఇప్పించాడో చెప్పాలన్నారు.వారం రోజుల్లో ప్యాకేజీ ఇప్పిస్తానని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని అలాంటి మాటలు విని మోసపోయారని ఆయన వాపోయారు.అర్థం చేసుకోకపోవడం అమాయకత్వంతో మనం ఉంటే వాళ్లు రాజ్యాలు ఏలుతుండగా మనం బానిసలుగానే ఉంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..

## మన ఎజేండా ...మన లక్ష్యం రామగుండం మేయర్ పీఠం...

**కాంగ్రెస్ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారు.**
**బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి**
**రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి05**
మన ఎజెండా... మన లక్ష్యం రామగుండం కార్పోరేషన్ మేయర్ పీఠం...
రామగుండం నియోజకవర్గ గులాబీ సైనికులంతా బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖనిలో రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అబద్ధపు హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలుగా కుల్చివేతలు కమీషన్లు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ నేతలకు దినచర్యగా మారిందన్నారు. ప్రశ్నీస్తే కేసులు పెట్టడం వారికి పరిపాటిగా మారిందన్నారు. రామగుండం కార్పోరేషన్ ప్రజలంతా కాంగ్రెస్ ఓెసాపూరిత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారిని రోడ్డుపాల్జేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు.రెండేళ్లలో కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.
రామగుండం నగర పాలక సంస్థలో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు సిద్ధంకావాలన్నారు. రోజుకో డివిజన్ చొప్పున బస్తీబాట ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజలను జాగృతం చేయనున్నామని తెలిపారు. రెండేళ్లలో రామగుండం కార్పొరేషన్ లో జరుగుతున్న కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఎజెండాగా బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార హస్త్రంగా మార్చుకోవాలన్నారు. అర్ధరాత్రి కూల్చివేతలు, విధ్వంసాలతో ప్రజల ఆస్తులకు రక్షణ, భద్రత లేకుండా పోయిందన్నారు. గతంలో రామగుండం ఎమ్మెల్యే గా తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశామని దశాబ్దాల కళ మెడికల్ కళాశాలను గోదావరిఖని తీసుకువచ్చిన తమది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. సోషల్ మీడియా లో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మరింత యాక్టివ్ గా ఉండాలని బీ.ఆర్.ఎస్ పార్టీ ని మన నాయకులు కేసీఆర్ కేటీఆర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన విడియో లు పెట్టినా వెంటనే స్పందించి తిప్పికోట్టాలని సూచించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి గెలుపే లక్ష్యంగా మనమందరం పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయా రెడ్డి, కౌశిక హరి, మిర్యాల రాజి రెడ్డి పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయిలయ్య యాదవ్, మాజీ జడ్పీటీసి అముల నారాయణ, మాజీ కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్, బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణ వేణీ, బాదే అంజలి, మందల కిషన్, రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, తోట వేణు, మేకల సమ్మయ్య యాదవ్, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, కౌటం బాబు, కాల్వ శ్రీనివాస్, జె.వి రాజు, ముదాం శ్రీనివాస్, రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, కోల సంతోష్ గౌడ్, సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరవేద స్రవంతి, శ్రీనివాస్ రెడ్డి, మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, బుర్రి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, నూతి తిరుపతి, ఆర్నపల్లి శ్రీనివాస్, నీరటీ శ్రీనివాస్, గుంపుల లక్ష్మ, శంకర్ గౌడ్, జక్కుల తిరుపతి, సింహచలం రత్నాకర్, రాకం వేణు ,తోకల రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేశ్, కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి, కోడి రామకృష్ణ, సట్టు శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, యాసర్ల తిమ్మెతి, ఇరుగురాళ్ల శ్రావణ్, పల్లే శ్రీనివాస్, గుర్రం పద్మ, రమ్య, సూజాత తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో విద్య వ్యాపారంగా మారిందా?

**కోరుట్లలో 10వ తరగతి విద్యా ర్థులపై తీవ్ర ఒత్తిడి**
**ఎం. ఈ. ఓ. తక్షణమే చర్యలు తీ సుకోవాల్సిన అవసరం ఉంది.**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** కోరుట్ల పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకుల పేరుతో 10 వ తరగతి విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి మోపుతూ వారి శారీరక మానసిక ఆరోగ్యాన్ని ప్రమాదంలో కి నెట్టుతున్నాయని సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ యు నైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనై జేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మ హమ్మద్ ముజాహిద్ అన్నారు. ఉ దయం 7 గంటల నుంచే రాత్రి 9 గంటల వరకు తరగతులు నిర్వ హించడం ఆర్ టి ఈ యాక్ట్ ఉ20 09 ఆత్మకు విరుద్ధమని పేర్కొన్నా రు. ఈ అంశంపై మండల విద్యా అ ధికారి (ఎం ఈ ఓ) కోరుట్ల తక్షణమే జోక్యం చేసుకొని పాఠశాలలపై తని ఖీలు చేపట్టి నిబంధనలకు విరు ద్ధంగా జరుగుతున్న తరగతులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా విద్యాశాఖ ,జిల్లా కలె క్టర్ కూడా ఈ వ్యవహారంలో స్పం దించి విద్యార్థుల ఆరోగ్యం హక్కు లను కాపాడాలని కోరారు.

# ఊదరి రమేష్ ను అభినందించిన రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్




**అక్షర వేదం: జనవరి 05,రామగిరి** కాంగ్రెస్ నేత ఊదరి రమేష్ తనకు పొరబాటున వచ్చిన రూ.99,0518 లను రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ సమక్షంలో బాధితునికి చెల్లించారు. ఈ ఘటన రామగిరి మండలంలో బేగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోళితే బేగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఊదరి రమేష్ కు నేటి సోమవారం సాయంత్రం ఓ అపరిచిత ఫోన్ నెంబర్ నుండి రూ.99,0518 (అక్షరాయల తొంబై తొమ్మిది వేల ఐదు వందల పద్దెనిమిది) రూపాయలు ఫోన్ పే ద్వారా తన ఖాతాలో జామయ్యాయి.కాసేపటి తర్వాత బాధితుడు ఊదరి రమేష్ కు ఫోన్ చేసి తన పేరు బోయిన శంకరయ్య,గ్రామం పెద్దంపేట అని రూ.99,0518 రూపాయలను పొరబాటున మీ నెంబర్ (ఊదరి రమేష్ ఫోన్ నెంబర్ )కు పంపించానని బాధితుడు బోయిన శంకరయ్య తన ఆవేదన వ్యక్తం చేశాడు.దీంతో తక్షణమే స్పందించిన కాంగ్రెస్ నేత ఊదరి రమేష్ రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ సమక్షంలో తనకు పొరబాటున వచ్చిన మొత్తాన్ని బాధితునికి చెల్లించారు.ఈ సందర్భంగా రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నేత ఊదరి రమేష్ ను అభినందించారు.

# ఆపదలో ఆపద్బాంధవునిల హిందూ సేవాసమితి...






**అక్షర వేదం/ హనుమకొండ** మన సనాతన హిందూ సేవా సమితి నుండి 147 వ సేవా కార్యక్రమం... ఏ ఆధారం లేని వృద్ధాప్యం తో ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ ఏకశిల నగర్ కు చెందిన 1) నాయిని సరోజన మరియు 2) కడిపికొండ కోమల కు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించాము... ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్,, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు,, గ్రూప్ సభ్యులు బడుగు రాము,, గంగిడి ధర్మారెడ్డి,, పేర్ణ భరత్ పాల్గొన్నారు.....

# మన తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీఐ గోవిందరెడ్డి




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి జనవరి 05** మన తెలంగాణ క్యాలెండర్ ను మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న మన తెలంగాణ దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవడంతో పాటు,సమకాలీన సమస్యలను పరిష్కరించేందుకు అక్షర కలంతో పోరాడుతుందని అన్నారు.పత్రిక రంగంలో ప్రగతి సాధించి తన మార్కు నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షంచారు.

# కళ్యాణ లక్ష్మ -షాది ముబార క్ -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** మెట్‌పల్లి పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణం, మె ట్‌పల్లి మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు కళ్యాణ ల క్ష్మ ,షాది ముబారక్ పథకాల కింద 72,08,352(డెబ్బై రెండు లక్షల ఎ నిమిది వేల మూడు వందల యా భై రెండు రూపాయలు) విలువగల చెక్కులను,అదేవిధంగా ఇబ్రహీం పట్నం,మెట్ పల్లి మండలం మరి యు మెట్ పల్లి పట్టణనికి చెందిన 56 మంది లబ్ధిదారులకు 14,88,0 00(పధ్నాలుగు లక్షల ఎనభై ఎని మిది వేల రూపాయలు) విలువగ ల 56 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ల బ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరా లలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయక త్వంలో అమలైన సంక్షమఉ అభి వృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితా ల్లో తీసుకొచ్చిన మార్పులను వివ రించారు.ప్రజా సంక్షమమే లక్ష్యం గా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వమే పనిచేస్తోంద ని ఆయన అన్నారు.కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలే దని విమర్శించారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, అధికారులు మరియు లబ్ధి దారులు పాల్గొన్నారు.

# మారని అధికారుల తీరు పత్తి రైతుల గోడు వినేవారే లేరు



**అక్షర వేదం చెన్నూరు,జనవరి 05** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని ఎల్లక్కపేటలో గల ఆదిశంకరాచారి పత్తిమిల్లులో అధికారులు అలసత్వం కారణంగా పత్తి అమ్ముకునేందుకు పడిగాపులు కాయల్సి వస్తుందని భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన పలువురు రైతుల ఆవేదన.మధ్యాహ్న సమయానికి మిల్లులోకి వచ్చినా అధికారులు మ్యాచెర్ చూడని కారణంగా పలు వాహనాలను నిలిపివేసినట్లు పేర్కొన్న రైతన్నలు.పిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదంటూ అధికారుల తీరుపై రైతుల అసహనం వ్యక్తం.మంత్రి ఇలాకాలో రైతులను పట్టించుకోని అధికారయంత్రాంగం.
గత రెండేళ్లుగా రైతుల గోడు మంత్రి పట్టించుకోని కారణంగానే రైతులకు ఈ దుస్థితి నెలకొంటుందని రైతుల ఆరోపణలు.

# ఇటిక్యాలలో ఘనంగా జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర వేదం రాయికల్ జనవరి 05:** రాయికల్ మండల కేంద్రంలోని ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రివర్యులు, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు ?గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి గడి ఆవరణం వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట సర్పంచ్ ఎల్లయ్యను సన్మానించిన

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**అక్షర వేదం /వనపర్తి/ ప్రతినిధి/ సురేష్:** వనపర్తి మండలం రాజపేట గ్రామసర్పంచ్ ఎల్లయ్య ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలసిన బార్ సభ్యులు



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** మెట్ పల్లి బార్ అసోసియేషన్ స భ్యులు సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి ని కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం సి బ్బందికి స్వీట్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప సునూరి శ్రీనివాస్, కోశాధికారి పడి గేల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, కార్యవర్గ సభ్యులు గజభీంకర్ వెంకటేష్ ఉన్నారు.

# కోరుట్లలో మున్సిపల్ ఎన్నికల సందడి

**15వ వార్డులో వినూత్న ప్రచా రంతో ఆకట్టుకుంటున్న నజ్జు**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఎ న్నికల వేడి అప్పుడే మొదలైం ది.ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రాజకీయ పార్టీల్లో కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నా యి.ఈ నేపథ్యంలో 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తు న్న నజ్జు వినూత్న ప్రచార పద్ధతు లతో ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నా డు. సాంప్రదాయ ప్రచార విధానా లకు భిన్నంగా వీడియోల ద్వారా తన ఆలోచనలు, అభివృద్ధి ప్ర ణాళికలను ప్రజలకు వివరించేం దుకు నజ్జు ప్రయత్నిస్తున్నారు. వా ర్డులోని అభివృద్ధి,తాగునీరు,రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యల పరి ష్కారమే తన లక్ష్యమని ఆయన వీడియోలలో పేర్కొంటున్నారు. సో షల్ మీడియా వేదికగా సాగుతున్న ఈ ప్రచారం యువతతో పాటు అ న్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకుం టుందని స్థానికులు అభిప్రాయప డుతున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి కొత్త తరహా ప్రచారాలు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్కం ఠగా మారుస్తున్నాయి.15వ వార్డు లో నజ్జు చేపట్టిన ఈ వినూత్న ప్ర చారం రానున్న ఎన్నికలపై ఎంత ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది

# సెంట్రింగ్ లేబర్ సంఘం అధ్య క్షుడిగా గద్దల బాలరాజ్



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** మెట్ పల్లి పట్టణంలో గల సెంట్రల్ లేబర్ సంఘం వారు ప్రతి సంవత్స రం జనవరిలో అధ్యక్షలను కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుం ది అందులో భాగంగా సోమవారం మెట్ పల్లి పట్టణంలో సెంట్రింగ్ లే బర్ సంఘం వారు మీటింగ్ ఏర్పా టు చేసి అధ్యక్షలను కార్యవర్గ స భ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు అధ్యక్షులుగా గద్దల బాలరాజు, గౌరవ అధ్యక్షులుగా సోమిడి రాజ్ కుమార్,ఉపాధ్యక్షులుగా దోనకొండ లక్ష్మణ్ ,కోశాధికారిగా బేదగం శేఖ ర్, రైటర్గా సోమిడి ప్రదీప్ ,కార్యవర్గ సభ్యులుగా పొట్ట రాజమోహన్, పొట్ట రాజేందర్, షేక్ షకీల్, అలీ, సోమిడి ప్రసాద్, సోమిడి శేఖర్, ఎ ర్రవెల్లి రవి,మద్దెల నితిన్, జంగం వి జయ్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. తమ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్య క్షలు కార్యవర్గ సభ్యులు సంఘ స భ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన సంక్రాంతి స్వర్ణనంది పురస్కారాలు




**అక్షర వేదం/కోరుట్ల జనవరి 5:** భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆ ధ్వర్యంలో సినీ ప్రముఖుల ఆధ్వ ర్యంలో మీనాక్ష నృత్య కళానిల యం నాట్య గురువు నవరస నాట్యమయురి శ్రీ వాణి కి మరి యు వారి శిష్య బృందానికి నంది పురస్కారాలని అందించడం జరి గింది. ఈ నంది పురస్కారాన్ని మీ నాక్ష నృత్య కళానిలయం విద్యార్థి నిలు రిత్విక, గాయత్రి, అక్షర, స న్విద, హంసిక,లయశ్రీ, వైజ్ఞానిక కి అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మీనాక్ష నృత్య కళానిల యం గౌరవ అధ్యక్షులు గుర్రాల గం గాధర్ గారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కార్డు అందజేత



**అక్షర వేదం, జనవరి05 రామగిరి**
రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించి, డిసెంబర్-31న ఉద్యోగ విరమణ పొందిన నరేంద్ర సుధాకరరావు కు సోమవారం జిఎం కార్యాలయం నందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ పొందినవారికి సింగరేణి సంస్థ సి పి ఆర్ ఎం ఎస్ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం) క్రింద ఇచ్చే మెడికల్ కార్డును అందజేశారు. కార్యక్రమంలో పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం ఉన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి 05**
గోదావరిఖని అశోక్ నగర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ లో సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. పిల్లలు వారి తల్లిదండ్రులకు టూ వీలర్ తీసేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని ట్రాఫిక్ సిగ్నల్ నిభందనలను పాటించాలని పిల్లలకు సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరి శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సమావేశం



**అక్షర వేదం/మహా ముత్తారం, జనవరి 5:**
మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ కొండగొర్ల బాపు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామినేని పూజిత, వార్డు మెంబర్లు నాగిడి మాంతక్క, బచ్చల లక్ష్మణ్, కొండ లావణ్య, చిడం మౌనిక, పుట్టల రాజయ్య, వేణుగోపాల్ రెడ్డి, జనగాం రాజయ్య, కొండ నితిన్, పెరుమాండ్ల రాజేందర్, మడప తిరుమల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయిన్ పేట్ ఓటర్ జాబితాపై అభ్యంతరము వ్యక్తం చేస్తూ కమీషనర్ కు విజ్ఞాపన పత్రం అందజేత

**అక్షర వేదం/మంథని,జనవరి5:**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఓటరు జాబితాపై బోయిని పేట్ గ్రామస్థులు సోమవారం రోజున మంథని మున్సిపల్ కమీషనర్ మనోహర్ రెడ్డికి అభ్యంతరము వ్యక్తం చేశారు.బోయిన్ పేట్ ఆరో వార్డు పరిధిలో ఉన్న దాదాపు146 ఓటర్లను,మంథని మున్సిపాలిటికి నాలుగు కిలో మీటర్ల దూరములో ఉన్న శ్రీరామ్ నగర్ ఐదో వార్డులో కలిపారు.ఈ సమస్య వల్ల బోయినిపేటలో ఉన్న ఓటర్లను ఆరో వార్డులో,ఐదో వార్డులో కొంతమంది ఓటర్లను వేరు చేసి శ్రీరామ్ నగర్ లో కలిపారు.ఈ కారణం వల్ల గ్రామ అభివృద్ధి కుంటు పడుతుంది.ఇప్పటికి మా బోయిన్ పేట్ లో చాల ఇబ్బందులు ఉన్నాయి.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రెండు వార్డులుగా విభజించడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలోని ఐదు,ఆరు వార్డులో ఉన్న ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు,వివాహమైన మహిళ ఓటర్లు,వార్డులో నివాసం లేని వారి పేర్లను జాబితా నుండి తొలగించకుండా తప్పుడు జాబితా ఓటరు జాబితాను ప్రకటించారు.ఈ సమస్యను తెలిపిన వారిలో గంట సత్యం,మిర్యాల శ్రావణ్, పర్శవేన సంతోష్,పర్శవేన శ్రీకాంత్ వోల్లాల వంశీ గ్రామస్థులు ఉన్నారు..

# నిమ్మగూడెం గ్రామ అభివృద్ధే నా ధ్యేయం

**- సర్పంచ్ జాడి రాజేష్**



**అక్షర వేదం/మహాముత్తారం, జనవరి5 :**
జయశంకర్ భూపాలపల్లి మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామ సర్పంచ్ జాడి రాజేష్ , గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను చెత్తను బ్లేడ్ బండితో తొలగించి రోడ్డుకు ఇరువైపులా చదును చేశారు. గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపిస్తూ పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హట్కర్ బీకోజి మరియు వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారం లో గ్రామ సభ



**అక్షర వేదం/మహాదేవపూర్, జనవరి 5:**
మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్ అధ్యక్షతన మొదటి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు గ్రామపంచాయతీ సంబంధించిన వివిధ శాఖలు ( రెవెన్యూ, పంచాయతీరాజ్ ,విద్యా, ఆరోగ్యం, ఐసిడిఎస్, ఎస్ హెచ్ జి ఉపాధి హామీ పథకం) అధికారులు హాజరు కావడం జరిగింది. సభలో గ్రామపంచాయతీకి సంబంధించిన వివరములు వివిధ శాఖల అధికారులు ప్రజలకు తెలియపరచడం జరిగింది. సర్పంచ్ వివిధ అంశముల పైన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను మా పాలకవర్గం ముందుకు తీసినట్లైతే కాలక్రమేనా పరిష్కరిస్తామని ప్రజలందరికీ తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డసభ్యులు, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి ,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గ్రామసభను విజయవంతం చేయడం జరిగింది.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ



**అక్షర వేదం/మంథని,జనవరి5:**
హనుమకొండ జిల్లా పరకాలలో మయూరి గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు,సికోకాయ్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మంథని,దర్యాపుర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు సబ్ జూనియర్స్,క్యాడేట్స్ కథ,కుమితే విభాగాలలో అత్యంత ప్రతిప కనపరిచి తొమ్మిది బంగారు పథకాలు,ఇరవై ఒక్కటి వెండి పథకాలు పథకాలు సాధించారు.ఈ పోటీల్లో బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు జోగుల అభిరామ్,మాచర్ల శివ,వాసంశెట్టి ఉదయ్ కుమార్,ఎలివేణి నిషిత్ జడగాల మనస్వి,శాన్వి అరణ్య,సహస్ర అక్షత.వెండి పతకాలు సాధించిన విద్యార్థులు కేసరి సహస్ర,అంజలి,వైష్ణవి,సహస్ర ఈ పథకాలు సాధించిన వారిని శిటోరియు షికో కాయి కరాటే కియో ఇండియా అధ్యక్షలు భరత్ శర్మ,తెలంగాణ ప్రతినిధి పాలకుర్తి పాపయ్య,కార్య నిర్వాహణ అధ్యక్షలు గుంటుపల్లి సమ్మయ్య,చీఫ్ ఆర్గనైజర్ మాడ సంపత్,దర్యా పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్,శిక్షకులు జడగల శివాని,ఇన్స్ట్రక్టర్స్ రామ్ శెట్టి జయకృష్ణ,నాగెల్లి రాకేష్, కావేటి శివ గణేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు..

# మేదర సంఘం పాటల సిడి ఆవిష్కరణ



**(అక్షర వేదం ప్రతినిధి,కోరుట్ల)**
తేదీ 04-01-2026 నాడు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం కావేరి గార్డెన్స్ లో జగిత్యాల జిల్లా కమిటీ, మెట్ పల్లి మండల కమిటీ ఆతిద్యంలో మేదరి ప్రజాప్రతినిధులకు జరిగిన సన్మానకార్యక్రమం తెలంగాణ మేదరి మహేంద్రరాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ , రాష్ట్ర కోశాధికారి శ్రీమతి పాతకోటి ఉమా , ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్ , గౌరవ అధ్యక్షులు కే వెంకటరాముడు ,సంఘ ముఖ్య పోషకులు ప్యారసాని బాలరాజు పాల్గొని తెలంగాణ రాష్ట్ర మేదరి సంస్కృతిక శాఖ జనరల్ సెక్రటరీ శ్రీ మస్న కుమారస్వామి గారు ¿జై మేదరి జై జై మేదరిc అనే పాటను మరియు తెలంగాణలో అతిపెద్ద జాతర ఆదివాసుల జాతర మేడారం సమ్మక్క జాతర విశిష్టత తెలియజేస్తూ రచించి పాడిన ఆడియో వీడియోను మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ మరియు తెలంగాణ మేదరి రాష్ట్ర అధ్యక్షులు జోరీగల శ్రీనివాసు, మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాపగిరి శ్రీనివాస్, ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, వెదురు పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల శ్రీనివాసు, రాష్ట్ర ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి మదిరె నాగరాజు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్,, జగిత్యాల జిల్లా కార్యవర్గం, రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా రెండు క్యాసీట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మస్న కుమార్ స్వామి రైటర్, సింగర్ అతిధులకు ధన్యవాదములు తెలిపారు. ఇందులో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వలిపిరెడ్డి సుదీర్ కుమార్,జిల్లా ప్రచార కార్యదర్శి మస్న విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల లక్ష్మ, కొత్త కిషోర్ గౌడ్.**







**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి బోడుప్పల్,జనవరి 05,**
చెంగిచెర్ల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మ, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పలువురు రాష్ట్ర గౌడ సంఘం నేతలు, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గౌడ సంఘాలు సమిష్టిగా ఏకమైనప్పుడే మన పదవులు మనకు దక్కుతాయని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ప్రతి గౌడ బిడ్డ జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, చెంగిచెర్ల గౌడ సంఘం సభ్యులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేదరి మహేంద్ర ప్రజా ప్రతినిధుల సన్మాన సభ విజయవంతం....

**ప్రతి ఒక్కరికి పేరుపేరునా**
**కృతజ్ఞతలు తెలిపిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్**






**హైదరాబాద్, జనవరి 05 (అక్షర వేదం) :**
మేదరి మహేంద్ర ప్రజా ప్రతినిధుల సన్మాన సభను విజయవంతంగా నివ్వహించడంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు, సభ్యులు, కార్యకర్తలు, దాతలు, మీడియా మిత్రులు శ్రేయోభిలాషులకు తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయపథంలో నడిపించిన ప్రతి ఒక్కరి సహకారం మన సంఘానికి మరింత బలం, ప్రేరణను అందించిందని పేర్కొన్నారు.